# భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలి : ఆర్జీ-3 జి.ఎం




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 ఏరియా జీ.ఎం శ్రీ ఎన్. సుధాకర రావు సోమవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు.ఈ సందర్భంగా వివిధ గనుల, విభాగాల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి కి అంతరాయం కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్.జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ గా భాద్యతలను చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సహాయ , సహకారాలు అందించిన వివిధ గనుల, విభాగాల అధిపతులకు, అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ఉద్యోగులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్.వో.టు. జీ.ఎం.జీ.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధా కృష్ణ, ఎన్.రమేష్, కె.రాజేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డీ.జీ.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, ఫారెస్ట్ డి.జి. ఎం బి.కర్ణ, సివిల్ డీ.జీ.ఎం పద్మ రాజు, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, సి.హెచ్.పి. డి జి ఎం కాశీ విశ్వేశ్వర రావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులుహాపాల్గొన్నారు.

# చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడిబాట ర్యాలీ




పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు పరిధిలోని చిట్కుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ మరియు గ్రామ పెద్దలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు సభ్యులు మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ శాంత మిగతా పాధ్యాయులుటి.లక్ష్మారెడ్డి,హరిచంద్రారెడ్డి,రాజేశ్వరి,హెలిన, శశికళ,సునీత,మరియు స్థానిక నాయకులు తెలంగాణ వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర కన్వీనర్ డప్పు రాజు మరియు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి వీరందరూ కలిసి బడిబాట కార్యక్రమంలోహాపాల్గొన్నారు.

# వజ్రోత్సవం జరుపుకున్న జీవన్గి మెథడిస్ట్ చర్చ్ పాస్టర్,పాస్టరమ్మ




జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 07 :- బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శుక్రవారం నాడు మెథడిస్ట్ చర్చ్ సీనియర్ రిటైర్డ్ పాస్టర్ రేవరెండ్ సత్తూరి ఆనందం,సత్తూరి అలిషమ్మ ల వివాహ వార్షికోత్సవ రోజును కుటుంబ సభ్యులు ఘనంగా జరపడం జరిగింది.పాస్టర్ వయస్సు 110,పాస్టరమ్మ వయస్సు 95 సంవత్సరాలని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ వేడుక నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.జీవన్గి లో మెథడిస్ట్ చర్చ్ ని స్థాపించి ఇప్పటి వరకు యేసు క్రీస్తు సేవ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,తనకు సహకరించిన సంఘ సభ్యులకు,గ్రామస్తులకు,గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ మెథడిస్ట్ చర్చ్ సంఘ కాపరి జనార్ధన్ సతి సమేతంగా వచ్చి దైవ సందేశం అందించడం జరిగింది.అలాగే జీవన్గి స్థానిక సంఘ కాపరి విజయ్ కుమార్ మరియు మెథడిస్ట్ సంఘస్తులు పాల్గొనడం జరిగింది.

# నేడు తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తె : భారీగా చేపల విక్రయాలు



జనవహిణి బ్యూరో భానుబాబు హైదరాబాద్ జూన్ 07 :- మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యం సిద్దిస్తుందని కొందరు నమ్ముతారు. డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు పెద్దఎత్తున చేపలను దిగుమతి చేస్తారు. నగరంలోనే అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్‌కు మృగశిరకార్తెకు ఒకరోజు ముందే గురువారం చేపలు పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి.సాధారణ రోజుల్లో మార్కెట్ లో 15టన్నుల నుంచి 20టన్నుల చేపల విక్రయాలు జరుగుతాయి. మృగశిర కార్తె సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50టన్నుల నుంచి 70టన్నుల చేపలు దిగుమతి అవుతా యని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.రాష్ట్రంలో చేపల ఉత్పత్తి అధికం కావడంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, చేవెళ్ల జిల్లాలతో పాటు ఏపీలోని కైకలూరు, తెనాలి, ఆకువీడు ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకున్నట్లు ముషీరాబాద్ వ్యాపారి పూసగోరక్‌నాథ్ తెలిపారు.నిన్న గురువారం బొచ్చ, రవ్వ కిలో రూ.100 నుంచి 120కి విక్రయించారు. చిన్నసైజు చేపలు కిలో 100 రూపాయల చొప్పున విక్రయించారు. మృగశిర సందర్భంగా వీటి ధరలు శుక్రవారం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు.కొర్రమీను చేపలు కిలో రూ.400 నుంచి 450కి విక్రయించగా మృగశిర రోజున వీటి ధరలు అధికమవుతాయని అన్నారు. గురువారం అర్ధరాత్రి నుంచే ముషీరాబాద్ మార్కెట్‌లో విక్రయాలు మొదలవు తాయనిహాతెలిపారు.

# ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు – నిద్ర మత్తులో అధికారులు



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం కిష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో గల అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండాపోతుంది. అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి తమకేమీ పట్టనట్టుగా, వ్యవహరించడం అక్రమ నిర్మాణ దారులు వారి వారి పనులను వారు కాని చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి వారి నిర్మాణం పట్ల చోద్యం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం వారు జి ప్లస్ టు ఫ్రంట్ హౌజ్ కి అనుమతి ఉండగా కానీ వారు బహుళ అంతస్తులు నిర్మిస్తూ నిబంధనలు పాటించడం లేదు. భవనాలు నిర్మించే ముందే బోర్లు వేయడం సాధారణంగా మారింది. అందుకు అనుమతులు ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారులకు ఎంతో కొంత ముట్టచెప్పడంతో రాత్రి వేల బోర్లు వేసుకోవాలని అధికారులే ఉచిత సలహా ఇవ్వడం గమనార్హం. పటాన్ చేరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి నిమిత్తం పటాన్ చేరు పట్టణ చుట్టు ప్రక్కల గ్రామాల్లో భూముల ధరలు అమాంతం పెరగడంతో షట్టర్లు నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. ఇదే తమకు అదాయంగా భావించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్లాట్ల యజమానులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టలాంటే ముందుగా గ్రామ పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులను మచ్చిక చేసుకుని వారికి కావాల్సిన అవసరాలు తీర్చడమో లేదా నగదు ఇవ్వడమో చేసి తమ దారికి తెచ్చుకుని భవన నిర్మాణం, బోరు బావుల అనుమతులు పొంది నిర్మాణాలు కానిచ్చేస్తున్నారు. ఒక వైపు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ పంచాయతీ, రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి స్పందన లేదు. ఈ అక్రమ కట్టడాల వెనుక పలు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని ప్రజలు పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాల పట్ల తగు చర్య తీసుకోగలరనీ ప్రజలు కోరుతున్నారు.

# కిష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు – పట్టించుకోని అధికారులు



అమీన్పూర్ జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- అమీన్పూర్ మండలం పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో గల అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండాపోతుంది. అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి తమకేమీ పట్టనట్టుగా, వ్యవహరించడం అక్రమ నిర్మాణ దారులు వారి వారి పనులను వారు కాని చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి వారి నిర్మాణం పట్ల చోద్యం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం వారు జి ప్లస్ టు ఫ్రంట్ హౌజ్ కి అనుమతి ఉండగా కానీ వారు బహుళ అంతస్తులు నిర్మిస్తూ నిబంధనలు పాటించడం లేదు. భవనాలు నిర్మించే ముందే బోర్లు వేయడం సాధారణంగా మారింది. అందుకు అనుమతులు ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారులకు ఎంతో కొంత ముట్టచెప్పడంతో రాత్రి వేల బోర్లు వేసుకోవాలని అధికారులే ఉచిత సలహా ఇవ్వడం గమనార్హం. పటాన్ చేరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి నిమిత్తం పటాన్ చేరు పట్టణ చుట్టు ప్రక్కల గ్రామాల్లో భూముల ధరలు అమాంతం పెరగడంతో షట్టర్లు నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. ఇదే తమకు అదాయంగా భావించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్లాట్ల యజమానులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టలాంటే ముందుగా గ్రామ పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులను మచ్చిక చేసుకుని వారికి కావాల్సిన అవసరాలు తీర్చడమో లేదా నగదు ఇవ్వడమో చేసి తమ దారికి తెచ్చుకుని భవన నిర్మాణం, బోరు బావుల అనుమతులు పొంది నిర్మాణాలు కానిచ్చేస్తున్నారు. ఒక వైపు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ పంచాయతీ, రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి స్పందన లేదు. ఈ అక్రమ కట్టడాల వెనుక పలు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని ప్రజలు పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాల పట్ల తగు చర్య తీసుకోగలరనీ ప్రజలు కోరుతున్నారు.